# 46 మద్యం బాటిళ్లు స్వాధీనం



జంగారెడ్డిగూడెం, ప్రభాత వార్త: జంగారెడ్డిగూడెం డిఎస్పి యు రవిచంద్ర ఆదేశాల మేరకు సిఐ కృష్ణ బాబు ఆధ్వర్యంలో స్థానిక ఎస్సై జబీర్ కు రాబడిన సమాచారం మేరకు స్థానిక సూర్య కాలేజ్ రోడ్డు సాయి బాలాజీ టౌన్ షిప్ కు చెందిన చనమాల రాంబాబు వద్ద నుండి 46 కోటర్ బాటిల్ లను స్వాధీనం చేసుకొని, ఎస్సై జబీర్ కేసు నమోదు చేశారు. స్వాధీన పరుచుకున్న బాటిల్స్ లో 20 మెక్డోల్ ,24 బాటిల్లు ఓల్డ్ అడ్మిరర్,2 బాటిల్స్ రాయల్ చాలెంజ్ లను స్వాధీన పరు చుకున్నారు. వీటి విలువ రూ. 8,560 రూపాయలు ఎస్ఐ షేక్ జబీర్ మాట్లాడుతూ మండల పరిధిలో ఎవరైనా అక్రమ మద్యం బాటిల్స్ ను కలిగి ఉంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమాచారాన్ని 112 గాని, ఎస్సై నెంబర్ 94407 96628 సమాచారం అందించిన యెడల వెంటనే చర్యలు తీసుకుంటానని, సమాచారం అందించిన వారు వివరాలను గోప్యంగా ఉంచుతామని ఆయన తెలిపారు.

# భక్తులతో కిటకిటలాడిన మద్ది దేవాలయం

జంగారెడ్డిగూడెం ప్రభాత వార్త: మండలంలోని గుర్వాయిగూడెంలో శ్రీ మద్ది ఆంజనేయ స్వామి వారి ఆలయంలో ఆలయ అర్చకులు తెల్లవారుజాము నుండి పూజ కార్యక్రమాలు నిర్వహించారు. స్వామివారూ ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. స్వామి వారి ప్రీతికరమైన మంగళవారం కావడంతో దర్శనాలకు అధిక సంఖ్యలో భక్తులు బారులుతీరి దర్శించుకున్నారు. మధ్యాహ్నం వరకు దేవస్థానంకు వివిధ సేవ రూపేణా రూ. 1,26,237 లు సమకూరిందని ఆలయ కార్య నిర్వహణ అధికారిణి ఆర్ వి చందన తెలిపారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా పర్యవేక్షకులు జవ్వాది కృష్ణ, కురగంటి



రంగారావు పర్యవేక్షణలో తగిన ఏర్పాట్లు చేశారని ఈ ఓ ఆర్ వి చందన తెలిపారు.

# మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం

జంగారెడ్డిగూడెం ప్రభాత వార్త: శివరాత్రి రోజున తూర్పుగోదావరి జిల్లా తాళ్లపూడి మండలం తాడిపూడిలో జరిగిన విషాదంలో మృతి చెందిన ఐదు కుటుంబాలకు ఆంధ్ర రాష్ట్ర కాపు సేవా సంఘం (జేఏసీ ),వైయస్సార్ సిపి రాష్ట్ర కార్యదర్శి జెట్టి గురునాథరావు మరియు ఈ ప్రాంత కాపు పెద్దలు,నాయకులు కలిసి రూ. 1,50,000లు ఆర్థిక సహాయం అందించారు. ఇసుక కోసం వేసిన ర్యాంప్ నుండి గోదావరిలో స్నానానికి దిగిన 12 మంది విద్యార్థులు లోతుగుర్తించక పోవడంతో ఐదుగురు మునిగి చనిపోయారు.ఐదు రోజులు గడిచినా ప్రభుత్వం నుంచి



ఎటువంటి సహాయం వారి కుటుంబాలకు అందకపోవడంతో, ఆ కుటుంబాలకు ఆర్థిక సహాయం చేశామని జెట్టి గురునాథరావు తెలిపారు.

# టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నిక పట్ల హర్షం

అత్తిలి – మార్చి 4 ( ప్రభాత వార్త ): ఉత్తరాంధ్ర టీచర్స్ ఎమ్మెల్సీ గా గాదె శ్రీనివాస నాయుడు ఎన్నిక పట్ల అత్తిలి మండల పీఆర్టీయూ నాయకులు హర్షాన్ని వ్యక్తం చేసారు. ఉపాధ్యాయులు స్వీట్లు పంచుకున్నారు. పీఆర్టీయూ స్టేట్ కౌన్సిలర్ టి. గణపతి, జిల్లా కార్యదర్శి జి. రాజేష్ కుమార్, అత్తిలి మండల శాఖ అధ్యక్ష కార్యదర్శులు బి. ప్రసన్న కుమార్ ,టి. చిరంజీవి మిత్ర, అసోసియేట్ అధ్యక్షుడు ఎస్. నరసింహబాబు తదితరులు పాల్గొన్నారు.




# పుట్ట, నాగబంధం ప్రతిష్ట

అత్తిలి – మార్చి 4 ( ప్రభాత వార్త ): అత్తిలి శివారు గంటావారి పుంతలో గల కొండలరాయుడు పాదాల ఆలయం వద్ద పుట్ట , నాగబంధ ప్రతిష్టాపన కార్యక్రమం ఆలయ కమిటీ చైర్మన్ గొట్టుముక్కల సత్యనారాయణ రాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. పలువురు ఋత్వికుల సమక్షంలో డి కుముదవల్లి గ్రామానికి చెందిన సఖుమల్ల శ్రీను , నాగమణి దంపతులు హెూమాన్ని నిర్వహించి ప్రతిష్ట చేసారు. కొండలరాయుడుకు ప్రత్యేక పూజలు చేసారు.



# ఎడపల్లి గ్రామంలో పొలం పిలు స్తుంది...

లింగపాలెం మార్చ్4 ప్రభాతవార్త.... లింగపాలెం మండలం ఎడవల్లి గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమానికి పాల్గొన్న చింతలపూడి వ్యవసాయ సహాయ సంచాలకులు నాగ కుమార్ ఈ సందర్భంగా వ్యవసాయ సజ్జాలకులు నాగ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్క రైతు ప్రభుత్వం నుండి ఏ లబ్ధి పొందాలి అన్న విశిష్ట సంఖ్యను తీసుకోవాలని ప్రతి ఒక్క గ్రామ రైతులు రైతు భరోసా కేంద్రాల వద్ద విశిష్ట సంఖ్యను తీసుకోవాలన్నారు మరియు పొగాకు మొక్కజొన్న పంటల పై అవగాహన సదస్సు నిర్వహించారు పంటలపై రైతుల దృష్టి పెట్టాలని అప్పుడే పంట చేతికి వచ్చేవరకు కష్టపడి



కృషి చేయాలన్నారు ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కోటగిరి మురళీకృష్ణ ఎం పి హెచ్ ఈ ఓ లు రైతులు పాల్గొన్నారు

# ఆశాలకు కనీస వేతనం అమలు చేయాలి

పోడూరు, మార్చి–04, ప్రభాతవార్త: ఆశాలకు కనీస వేతనం, ఒప్పంద జీవోల అమలుకై, రాష్ట్ర ధర్నాను జయప్రదం చేయాలని సిఐటియ పిలుపు నిచ్చింది. మంగళవారం పెనుగొండ మండలం సిద్ధాంతం ప్రభుత్వ ప్రాథమిక ఆసుపత్రి వద్ద ఆసుపత్రి వైద్యులకు కు ఆశాలు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కమ్యూనిటీ హెల్త్ వర్కర్స్ ను ఆశాలుగా మార్పు చేయాలని, ఒప్పంద జీవోలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఏఎన్ఎం శిక్షణ పొందిన వారికి పర్మినెంట్ పోస్టుల భర్తీ సందర్భంగా ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. దశలో వారీగా ఆశ వర్కర్లకు ఏఎన్ఎం శిక్షణ ఇవ్వాలని కోరారు. ఎన్నికలకు ముందు ఒక మాట–పీఠం ఎక్కిన తర్వాత మరొక మాట మాట్లాడడం నేటి పాలకులకు పరిపాటైపోయిందని విమర్శించారు. పై సమస్యలు పరిష్కారానికి ఆశా వర్కర్ ఐక్యంగా పోరాడాలని ప్రభుత్వాన్ని కదిలించే విధంగా మన పోరాటం జరగాలని పిలుపునిచ్చారు.



అందుకే 2025 మార్చి 6న జరిగే రాష్ట్ర ధర్నాలో ఆశా వర్కర్స్ పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ అధ్యక్షురాలు కంకిపాటి లక్ష్మీకుమారి, మామిడి శెట్టి వెంకటలక్ష్మి, దొమ్మేటి దుర్గ, తప్పెట్ల గౌరమ్మ, వెన్నపు రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ మహిళా వారోత్సవాలు

పోడూరు, మార్చి–04, ప్రభాతవార్త: మండలంలోని కవిటం గ్రామంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సోమవారం కొవ్వొత్తుల ర్యాలీ ఐసిడిఎస్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా బాల్యవివాహాలు నిషేధం, ఆడపిల్లలను పుట్టనిద్దాం, ఎదగనిద్దాం, చదివిద్దాం, రక్షిద్దాం అనే నినాదాలతో ఈ ర్యాలీ ముందుకు సాగింది. ఈ



కార్యక్రమంలో ఐసిడిఎస్ సిబ్బంది, మండల విద్యాశాఖ అధికారి, పోలీస్ రెవెన్యూ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# వ్యక్తి అదృశ్యం పై కేసు నమోదు.

**అత్తిలి – మార్చి 4 ( ప్రభాత వార్త ):**

అత్తిలి కి చెందిన ఉల్లూరి గోపాలకృష? అనే వ్యక్తి అదృశ్యమైనట్లు వచ్చిన పిర్యాదు పై కేసు నమోదు చేసినట్లు అత్తిలి ఎస్ ఐ పి . ప్రేమరాజు తెలిపారు. గోపాలకృష? తాళ్ల ముదునూరు లో కౌలుకు వ్యవసాయం చేస్తున్నట్లు తెలిపారు. రోజూ అత్తిలి నుండి తాళ్ల ముదునూరు వెళ్ళుతుండేవాడని తెలిపారు. ఈ నెల 1 న వెళ్లిన గోపాలకృష? తిరిగి రాలేదని భార్య వేణు ఇచ్చిన ఫిర్యాదుమేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

# దళిత కౌలు భూములకు సాగునీరు ఇవ్వాలి

పోడూరు, మార్చి–04, ప్రభాతవార్త: దళిత కౌలు భూములకు కవిటం గ్రామంలో సాగునీరు ఇవ్వాలని మండలంలోని కవిటం గ్రామంలోని కోటిపుంత గరువు ప్రాంతంలో నీరులేక ఎండుతున్న పంట పొలాలకు తక్షణమే సాగునీరు ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మామిడిశెట్టి రామాంజనేయులు డిమాండ్ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కోటిపుంత, గరువు ప్రాంతంలో సాగునీరు లేక పొట్టదశలో ఉన్న పంట ఎండిపోతుందని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ భూములు శివారున ఉండటంతో అధికారులు ముందుగా వంతు కట్టారని ఈప్రాంతంలో వ్యవసాయం దళిత కౌలు రైతులు సాగుచేయడంతో గ్రామంలోని కొంతమంది భూస్వాములు వీరి పంట పొలాలకు సాగునీరు పూర్తిగా అందకుండానే ఇరిగేషన్



అధికారులను వంతు పైకి ఇచ్చేయ్ మని చెప్పారని ఆరోపించారు. నీటి సమస్యపై సంబందిత ధికారులతో కౌలు రైతుల సంఘం నాయకులు, కౌలురైతులు మాట్లాడుతుండగా సదరు భూస్వామి వచ్చి మీరు నాయకులను ఎందుకు తీసుకొచ్చారు, కాలువ మాది నీకు పనేంటి నన్ను కాదని నీరెలా కడతారో చూస్తానని స్థానిక, అధికారిని నాయకుల్ని దురుసుగా మాట్లాడారని తెలిపారు. తక్షణం భూస్వాముల నుండి రక్షణ కల్పించి వెంటనే సాగునీరు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సమస్యను ఇరిగేషన్ డి.ఇ వెంకటనారాయణ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుదవారం సాయంత్రం నుండి పూర్తిగా నీరందేలా చర్యలు తీసుకుంటామని హామి ఇచ్చారన్నారు. ఈకార్యక్రమంలో కౌలు రైతులు బొడ్డపల్లి నాగశ్వరావు, బూరాడి శ్రీను, ఇంజేటి శేఖర్, కోట ఠాగూర్, మహంతి రామకృష్ణ, ఉండ్రు రంగారావు, బుడితి లోకేష్, నక్కా శ్యామ్ సుందరం,చెల్లెం నర్సింమూర్తి, చింతపల్లి సోమేశ్వరావు, సరెళ్ళ ఇజ్రాయెల్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ రాజశేఖర్ గెలుపుకి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు

వేలేరుపాడు, ప్రభాత వార్త : ఉభయ గోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి పేరాబత్తుల. రాజశేఖర్ పీడిఎఫ్ అభ్యర్థి వీరరాఘవులు పై 81,063 ఓట్ల మెజారిటీతో భారీ విజయం సాధించారని వారికి హార్దిక శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని వేలేరుపాడు బీజేపీ పార్టీ మండల నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా మండల బీజేపీ పార్టీ నూతన అధ్యక్షులు ఓలేటి. బాలకృష్ణ , కార్యదర్శి సారె. బాబ్జి , నాయకులు ములకలపల్లి. నరసింహారావు మాట్లాడుతూ రాజశేఖరం గెలుపుకొరకు శ్రమించిన ప్రతి ఒక్కరికీ పేరు పేరున ధన్యవాదాలు తెలుపుతూన్నాము అని అన్నారు. అదేవిధంగా ఓటు వేసిన పట్టభద్రులు అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వేలేరుపాడు బీజేపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు చాపర్ల. సునీత, చాపర్ల. జ్యోతి, ఓలేటి. అరుణ,కాక. చంటి, మడకం. లక్ష్మి, కుంజా. చాపర్ల. నాగన్న తదితరులు పాల్గున్నారు.

## స్థానిక సంస్థల నుంచి చట్టసభల వరకు బీసీలకు అవకాశం కల్పించాలి

లింగపాలెం కామవరపుకోట ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :కామవరపుకోట మండలం తడికలపూడి గ్రామంలో నాయి బ్రాహ్మణుల సమావేశం లో ఏలూరు జిల్లా సాధికార కమిటీ అధ్యక్షులు కొప్పెర్ల నాగరాజు మాట్లాడుతూ మన దైవం సీఎం చంద్రబాబు నాయుడు మన డిప్యూటీ సీఎం.పవన్ కళ్యాణ్ కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసిన 8 నెలల్లో మన కి తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు డైరెక్టర్గా.మన శాంతారామ్. ని నియమించటం..దేవాలయాల్లో పనిచేసే మనవారికి 15 వేల నుంచి 25 వేలు ప్రకటించడం ప్రతి దేవస్థానంలో నాయి బ్రాహ్మణులు కమిటీలు ఉండాలని నిర్ణయించడం షాపులకు 200 యూనిట్లు కరెంటు ఆదరణ పథకాన్ని ప్రకటించటం చాలా సంతోషంగా ఉందని అలాగే నాయి బ్రాహ్మణులకు ఒక ఎమ్మెల్సీ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతూ బీసీలకు ఏబిసిడి వర్గీకరణ జరగాలని విద్యా ఉద్యోగ రంగాల్లో ఉన్న రిజర్వేషన్



రాజకీయ రంగంలో స్థానిక సంస్థల నుంచి సటసభలు వరకు బీసీలకు అవకాశం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో ఏలూరు జిల్లా సాధికార కమిటీ అధ్యక్షులు కొప్పెర్ల నాగరాజు దెందులూరు నియోజకవర్గం సాధికార కమిటీ సెక్రెటరీ కొక్కిరిపట్టి సురేష్ నరం సత్యనారాయణ కొప్పాక సత్యనారాయణ చంద్రమౌళి మరి కొంతమంది.నాయి బ్రాహ్మణలు పాల్గొనడం జరిగి

## ఈనెల 06వ తేదీలోపు ఈ-పంట నమోదు చేయాలి

పోడూరు, మార్చి–04, ప్రభాతవార్త: రైతులంతా ఈనెల 06వ తేదీ లోపు ఈ– పంట నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి జి సత్యనారాయణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పంట నమోదుకు ఇదే ఆఖరి తేదీ అని తెలిపారు. ఇంకా ఈ–పంట నమోదు చేసు కొని రైతులు దగ్గరలోని రైతు సేవా కేంద్రానికి వెళ్లి నమోదు చేసుకోవాలని సూచించారు. మండలంలో ఇప్పటి వరకు 17800 ఎకరాలకు 99 శాతం పూర్తయిందని తెలిపారు.



# ఏలూరులో లైన్మెన్ దినోత్సవం

ఏలూరు, మార్చి, 04 : ప్రభాతవార్త : విద్యుత్ రంగంలోని ఫ్రంట్లైన్ కార్మికులు లైన్ మెన్ లని, వారి సంక్షేమం కోసం ప్రతీ ఏటా మార్చి ,4వ తేదీన "లైన్ మెన్ దివస్" కార్యక్రమంగా నిర్వహిస్తామని పర్యవేక్షక ఇంజనీర్ పి.సాల్మన్ రాజు చెప్పారు. ఆంధ్ర ప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణి సంస్థ, ఏలూరు సర్కిల్ నందు "లైన్ మెన్ దివస్" కార్యక్రమమును పర్యవేక్షక ఇంజనీర్ పి.సాల్మన్ రాజు అధ్యక్షతన ఘనంగా నిర్వహించడం జరిగినది. తదుపరి పర్యవేక్షక ఇంజనీర్ పి.సాల్మన్ రాజు మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం మార్చి 4వ తేదీన దేశవ్యాప్తంగా విద్యుత్ పంపిణీకి వెన్నెముకగా నిలిచే లైన్మెన్ మరియు గ్రౌండ్ మెయింటెనెన్స్ సిబ్బంది యొక్క అవిశ్రాంత అంకితభావం మరియు సేవలను గుర్తించడానికి ఈ దినోత్సవాన్ని జరుపుకుంటున్నారని, దేశాన్ని ఉజ్వల భవిష్యత్తును శక్తివంతం చేయడంలో లైన్మన్ దివస్ వారి అమూల్యమైన పాత్రకు నిదర్శనమని అన్నారు. విద్యుత్ సరఫరాను త్వరగా పునరుద్ధరించడం, విద్యుత్ లైన్ల మరమ్మత్తు మరియు నిర్వహణ, డిస్కనెక్ట్ చేయబడిన వైర్లు, విద్యుత్ వైఫల్యాలు, విద్యుత్తు అంతరాయం ఏర్పడినప్పుడు, విద్యుత్తును పునరుద్ధరించడానికి ప్రతికూల వాతావరణ పరిస్థితులలో సైతంహో లైన్మెన్ లు అవిశ్రాంతంగా పని చేస్తారు. విద్యుత్ రంగంలోని ఫ్రంట్లైన్ కార్మికులకు ఈ కార్యక్రమం గొప్ప మనోధైర్యాన్ని పెంచుతుందని తెలియజేశారు. మన దేశ విద్యుత్ మౌలిక సదుపాయాలు



సజావుగా పనిచేయడానికి అవిశ్రాంతంగా పనిచేసే ఈ ఫ్రంట్లైన్ హీరోల అంకితభావం మరియు వారి సేవ పట్ల అచంచలమైన నిబద్ధత భారతదేశం యొక్క ఉజ్వల భవిష్యత్తు వైపు ప్రయాణాన్ని శక్తివంతం చేయడంలో వారి అమూల్యమైన పాత్రకు లైన్మన్ దివస్ నిదర్శనంగా మారుతుందని తెలియ చేసినారు. విద్యుత్ పంపిణీకి వారి అమూల్యమైన కృషికి, అత్యుత్తమ ప్రతిభా పాటవాలను మరియు సేవలను ప్రదర్శించిన ఏలూరు జిల్లాకు చెందిన 14మంది లైన్ మెన్ లను ఎంపిక చేసి వారిని తగిన విధంగా సత్కరించడం జరిగినది. ఈ కార్యక్రమమునకు ఈ.ఈ.ఆపరేషన్, ఏలూరు శ్రీ కె.ఎం. అంబేద్కర్ , ఈ.ఈ.ఆపరేషన్, జంగారెడ్డిగూడెం పి.అహ్మద్ ఖాన్ , ఈఈ టెక్నికల్ పి.రాధాకృష? , ఈఈ కన్స్ట్రక్షన్ టి.శశిధర్ , ఈఈ ఎం.ఆర్.టి. కె.శ్రీనివాస రావు గారు మరియు ఇతర విద్యుత్ అధికారులు, సిబ్బంది హాజరయ్యారు.

# లైన్మెన్ లకు సత్కారం

భీమవరం మార్చి 4 ప్రభాతవార్త : లైనమెన్ దివాస్ సందర్భంగా పశ్చిమ గోదావరి జిల్లా ఈస్టన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీలో ఉత్తమ సేవలు అందిస్తున్న 13 మంది విద్యుత్ లైనమాన్ లకు అత్యుత్తమ సేవాపురస్కారాలు అందించడం జరిగినది. ఈ సందర్భంగా జిల్లా సూపరింటెండెంట్ ఇంజనీర్ ఆలపాటి రఘునాథబాబు పూల మాలలు దుశాలువాలుతో లైన్మెన్ లను సత్కారించారు. ఈ కార్యక్రమం లో జిల్లా అధికారులు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం. జాన్సీ ఎన్. వెంకటేశ్వరరావు , కె . నర్సింహా మూర్తి ,కె .మదుకుమార్, బి.రఘు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్, అసిస్టెంట్ ఇంజనీర్స్ సిబ్బంది పాల్గొన్నారు.




## పట్టభద్రుల ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి రాజశేఖర్ విజయానికి సహకరించిన ప్రతి ఒక్కరికి అభినందనలు తెలిపిన ఎమ్మెల్యే రోషన్ కుమార్

జంగారెడ్డిగూడెం ప్రభాతవార్త: ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ కూటమి పార్టీలు బలపరిచిన అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం పేరు ఖరారు అయిన నాటినుండి ఒక ప్రణాళిక బద్ధంగా ప్రతినిత్యం మండలాల వారీగా బృంద సమావేశాలు, వాట్సాప్ కానారేన్స్ లు నిర్వహించి ఎక్కువ మంది ఓటర్లను చేర్చడంలోనూ, వారందరినీ ఓటింగ్ ప్రక్రియలో భాగస్వాములు చేసే క్రమంలో భారీ విజయం సాధించడానికి సహకరించిన జిల్లా టిడిపి అధ్యక్షులు రాష్ట్ర ఆప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు, నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు దొన్ను దొర, పారెపల్లి రామారావు, తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీ ల మండల అధ్యక్షుల కు, కార్యదర్శులకు నాయకులకు, కార్యకర్తలకు, సానుభూతిపరులకు బూత్ ఇంచార్జ్ లకు, బాట్ క్యాంపైనర్లకు పేరు పేరు నా అందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. సలహాలు, సూచనలు అందించిన మాజీ శాసన సభ్యులు ఘంటా మురళి రామకృష?,మాజీ డీసీసీబీ చైర్మన్ కరాటం రాంబాబుకి, జిల్లా బీజేపీ పార్టీ జిల్లా అధ్యక్షులు విక్రమ్ కిషోర్ కి, నియోజకవర్గ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఏ ఎం సి చైర్మన్ జగ్గవరపు ముత్తారెడ్డికి,నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ మేక ఈశ్వరయ్య,ఎమ్మెల్సీ ఎన్నికల వ్యూహ కర్తలు రాష్ట్ర పార్టీ అధికార ప్రతినిధి దాసరి చంద్ర శేషు, సూర్య విద్యా సంస్థల అధినేత సూర్య శ్రీనివాసరావుకి ప్రత్యేక హృదయపూర్వక కృతజ్ఞతలు. రాజశేఖర్ విజయాన్ని కాంక్షిస్తూ సుదూర ప్రాంతాల నుంచి సమయాన్ని వెచ్చించి ఓటు వేసిన గ్రాడ్యుయేట్ కు, ఉద్యోగ, ఉపాధ్యాయ, సోదర సోదరీ మణులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని ఎమ్మెల్యే రోషన్ కుమార్ అన్నారు.

## లైన్ మెన్ కసాకు లైన్ మెన్ దివాస్ అవార్డు



పోడూరు, మార్చి–04, ప్రభాతవార్త: పోడూరు మండలం విద్యుత్ శాఖ లో లైన్ మెన్ గా విధులు నిర్వహిస్తున్న కాసా మోహన్ రావు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన లైన్ మెన్ దివాస్ అవార్డుకు ఎంపికయ్యారు. ఈ సందర్భముగా భీమవరం సర్కిల్ కార్యాలయం నందు మంగళవారం ట్రాన్స్–కో సూపరింటెండెంట్ ఇంజనీర్ ఆలపాటి రఘునాథ్ బాబు ఆధ్వర్యంలో లైన్మెన్ మోహన్ రావు ను ఘనంగా సన్మానించారు.

### శ్రీ జగదంబ ఉత్సవాలను విజయవంతం చేయాలి, గడ్డమణుగు రవికుమార్



జీలుగుమిల్లి, మార్చి–04, ప్రభాతవార్త: మండల కేంద్రం జీలుగుమిల్లిలో వేంచేసియున్న శ్రీ జగదాంబ అమ్మవారి ఉత్సవాల నిర్వహణకు ప్రతి ఒక్కరు సహకరించి విజయవంతం చేయాలని జనసేన ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా కార్యదర్శి గడ్డమణుగు రవికుమార్ పిలుపు. నిచ్చారు. మంగళవారం ఆలయ కమిటీ చైర్మన్ చిర్రి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఉత్సవ కమిటీ, పోలీస్, పారిశుధ్య సిబ్బందితో కలిసి సమీక్ష సమావేశం రవికుమార్ ఇంటి వద్ద నిర్వహించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ ఈనెల 06వ తేదీ నుండి ప్రారంభమయ్యే అమ్మవారి ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. వేలాదిగా తరలివచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఉత్సవాలు విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జీలుగుమిల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ బి వి రావు, ఎస్ ఐ నవీన్, ఉత్సవ కమిటీ సభ్యులు రాధాకృష?, మధు, బొలగాని అఖిల్, నేలటూరు సత్యం (సత్యం మాస్టర్), కక్కిరాల మురళి తదితరులు పాల్గొన్నారు.

## వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ నిర్వహణకు డి ఎన్ ఆర్ కాలేజీ ఎంపిక



భీమవరం మార్చి 4 ప్రభాతవార్త :పశ్చిమ గోదావరి, ఏలూరు జిల్లాల స్థాయి "వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్–2025" నిర్వహించడానికి నోడల్ కాలేజీ గా డి.ఎన్.ఆర్. కళాశాలను కేంద్ర యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం ఎన్నిక చేసినదని కళాశాల ప్రిన్సిపాల్ జి.వెూజెన్ తెలిపారు. నోడల్ కాలేజీ గా డి.ఎన్.ఆర్.కళాశాలను ఎంపిక చేసినందుకు కళాశాల పాలకవర్గ అధ్యక్షులు జి.వి. నరసింహరాజు గారు, సెక్రటరీ కరస్పాండెంట్ జి.సత్యనారాయణ రాజు(బాబు), ఉపాధ్యక్షులు శ్రీ జి. పాండురంగ రాజు , పరిపాలనాధికారి పి.రామకృష?ం రాజు అభినందనలు తెలిపారు. పశ్చిమ గోదావరి, ఏలూరు జిల్లాల నుండి యూత్ పార్లమెంట్ కార్యక్రమములో పాల్గొనవలసిన వారు 18 నుండి 25 సంవత్సరాలు పూర్తి అయిన వారు పాల్గొనవచ్చని ముందుగా ప్రతీ ఒక్కరు తప్పనిసరిగా మైభారత్ .గవర్నమెంట్ .ఇన్ పోర్టల్ లో తమ పేర్లను నమెదు చేసుకొని, ఈ రెండు జిల్లాల వాళ్లు మై భారత్ పోర్టల్ లో పశ్చిమ గోదావరి జిల్లాగా ఎంచుకోవలసినదిగా, రాజ్యాంగం ద్వారా గుర్తింపు పొందిన ఏ భాషలోనైనా "వాట్ డస్ విక్సిత్ భారత్ మీన్ టు యు ? అనే అంశం పై ఒక నిమిషం నిడివి కలిగిన వీడియోను వికిసిత్ భారత్ లింక్ లో అప్లోడ్ చేయాలని పేర్కొన్నారు. పశ్చిమ గోదావరి మరియు ఏలూరు జిల్లాలో నమోదు చేయించుకున్న వారిలో 150 మందిని స్క్రీనింగ్ చెసి వారికి డి.ఎన్.ఆర్ కళాశాలలో పోటీలు నిర్వహించి 10 మందిని రాష్ట్ర స్థాయికి ఎంపిక చేసి పంపుతారని జిల్లా యువజన అధికారి డి. కిషోర్ డి.ఎన్.ఆర్. కళాశాల ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రామ్ ఆఫీసర్లు ఎస్. అనిల్ దేవ్ , కె. సోమయ్య తెలిపారు. జిల్లా స్థాయి (పశ్చిమ గోదావరి మరియు ఏలూరు) పోటీలలో పాల్గొనేందుకు నమోదు కు చివరి తేదీ మార్చి నెల 9వ తేదీ, సమయం రాత్రి 11:59 నిముషాల వరకు ఉంటుంది నమోదు ప్రక్రియలో సహాయం కొరకు 8179179899, 9441388058 సాయంత్రం 4:30 వరకు సంప్రదించాలని తెలిపారు.

